**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.14-12-2020న సోమవారం ఉదయం గం.11-30 లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు**

1/81- శ్రీమతి సోమరాజుపల్లి బాలా త్రిపుర సుందరమ్మ, స్కూల్ అసిస్టెంట్ (P.S.) మునిసిపల్ హై స్కూల్, మహాత్మా గాంధీనగర్, SPSR మునిసిపల్ కార్పోరేషన్, నెల్లూరు జిల్లా నుండి కృష్ణాజిల్లా లోని విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యములోని ఏదైనా హై స్కూల్ కు బదిలీ అగుటకు, విజయవాడ నగరపాలక సంస్థ వారిని కోరియున్నారు.

కావున విజయవాడ నగరపాలక సంస్థలో ప్రస్తుతము 44 స్కూల్ అసిస్టెంటు (P.S) పోస్ట్ లు కలవు. వాటిలో మొత్తము 44 పోస్ట్ లలో ఉపాధ్యాయులు పని చేయుచున్నారు. కావున పై అభ్యర్ధిని కోరిన విధముగా స్కూల్ అసిస్టెంటు (P.S) పోస్ట్ లు ఖాళీలు లేవు.

కానీ, ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలలో చదువుతున్న విద్యార్థుల సంఖ్యను పరిగణనలోకి తీసుకున్న యెడల అదనముగా 25 స్కూల్ అసిస్టెంటు (P.S) పోస్ట్ లు కావలసి వున్నది.

కావున శ్రీమతి సోమరాజుపల్లి బాలా త్రిపుర సుందరమ్మ, స్కూల్ అసిస్టెంట్ (P.S.) వారికి జీతము పేరెంట్ డిపార్టుమెంటు అనగా ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు, మునిసిపల్ కార్పోరేషన్, నెల్లూరు ద్వారా చెల్లింపు పద్ధతిపై డెప్యూటేషన్ లేదా ఏదైనా తగిన పద్ధతిలో బదిలీ అగుట గురించి అర్జీదారునకు, విజయవాడ నగరపాలక సంస్థ నుండి No Objection Certificate జారీచేయు విషయముపై నిర్ణయము తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీస్ సూచనను చదవడమైనది.

(Rc.K3-120017/2020)

2/82- ది.20.08.2020న ఆమోదింపబడిన సి.ఆర్. నెం.2/46 నందు కౌన్సిల్ వారు ఈ క్రింది పనులను 14వ ఆర్థిక సంఘ నిధులు 2017-18 వ సంవత్సరమునకు గాను Basic Grant నిధుల నందు చేపట్టుటకు అనుమతి ఇవ్వడము జరిగినది.

టేబుల్ - I

| Sl. No. | Name of work | Estimated Amount (Rs. In Lakhs) |
|---|---|---|
| 1 | Construction of CC Drains and Providing BT Roads in Setor-3 of lotus Land Mark in 32nd Division | 55.00 |
| 2 | Construction of CC Drains and Providing BT Roads in Sector 1 (Road Nos.3, 4 & 5) of Lotus Land Mark in 32nd Division | 107.49 |
| 3 | Replacement of existing damaged sewerage DI Pumping main from Ayodhya Nagar DP Station to Devi Nagar DP Station | 80.00 |
| 4 | Providing Granite and Natural Stone tiles to Central median from Dabakotlu Road to Inner Ring Road Junction in Nunna Road up to VMC Limits | 81.14 |
| | Total | 323.63 |

సదరు నిధుల నుండి ఆమోదము పొందుట కొరకు కమీషనర్ మరియు రాష్ట్ర పురపాలక సంచాలకుల వారి కార్యాలయమునకు పంపగా, వారు Proceeding RoC.No.9431/2016/B4, Dt.09.09.2020 నందు 3 పనులు ఆమోదించి, 4వ పనిని 14వ ఆర్థిక సంఘ నిధుల నిబంధనలకు లోబడి లేని కారణముగా తిరస్కరించి యున్నారు. ఆమోదించబడిన 3 పనులు టెండరు దశలో ఉన్నవి.

గౌరవనీయులైన విజయవాడ నగర మధ్య నియోజక వర్గ శాసన సభ్యులు శ్రీ మల్లాది విష్ణు వర్ధన్ గారు దుర్గాపురము నందు గల శ్రీ టి. వెంకటేశ్వర రావు నగరపాలక ఉన్నత పాఠశాల భవనమునకు అదనపు తరగతి గదులను నిర్మించుట కొరకు అభ్యర్థించియున్నారు. కావున రద్దుపరచిన 4వ పని స్థానములో ఈ క్రింది తెలుపబడిన పనిని అమోదము కొరకు ఉంచడమైనది.

టేబుల్ – II: తిరస్కరించిన పని స్థానములో ప్రతిపాదించబడిన పని

| Sl. No. | Name of work | Estimated Amount (Rs. In Lakhs) |
|---|---|---|
| 1 | Construction of Class Rooms to STVR Municipal High School in place of dilapidated building in Durgapuram of 27th Division in Vijayawada City | 81.14 |

కావున, 14వ ఆర్థిక సంఘము 2017-18 బేసిక్ గ్రాంటు నందు కమీషనర్ మరియు రాష్ట్ర పురపాలక సంచాలకుల వారి కార్యాలయ Proceeding RoC.No.9431/2016/B4, Dt.09.09.2020 నందు తిరస్కరించబడిన 4వ పనికి బదులుగా, టేబుల్-2 నందు తెలిపిన నూతన ప్రతిపాదిత పనిని చేపట్టుటకు రూ.81.14 లక్షలతో తయారు చేసిన అంచనాలను మంజూరు చేయుటకు ప్రభుత్వము వారికి పంపుటకు కౌన్సిల్ వారి ఆమోదం కొరకు ఉంచడమైనది.

(Rc.CDB-141490/2015)

3/83- మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్‌కు సహాయంగా G.O.Rt.No.65, MA&UD (Budget) Department, Dt.3.2.2020 నందు 100 కోట్ల గ్రాంట్ (హెడ్ ఆఫ్ అకౌంట్ 2217-05-191-11-07-310-319 కింద) ఈ క్రింది ప్యాకేజీలను ప్రభుత్వం మంజూరు చెసింది.

| Sl.No. | Name of work as per G.O. | Estimate Rs.In Lakhs |
|---|---|---|
| 1. | Renewal of BT road with Hot mix process to cross roads and Drains connecting Bundar Road & Eluru Road Ali Baig street, Museum Road, Nakkala Road, Dornakal Road, Goodavalli Street, Rajagopalachari Street and other Roads in Governoepeta & suryaraopeta area 21st Division | 712.00 |
| 2 | Providing BT Roads, Drains and Paver blocks at Swati Press Road, Karnati Ramamohana Rao School Road, Gangaraju Kalyanamandapam Street, Purna Hospital Road, Boyapati vari street, Balaji Street, Vemuru vari street, Jadagam vari street and Govindarajulu Naidu Street in Suryaraopet, 19th Division | 250.00 |
| 3 | Providing CC Roads and water supply line in Pattalands in 1st Division | 45.00 |
| | **Total** | **1007.00** |

పై పనులలో 3వ పని అయిన పట్టాలాండ్ సిమెంట్ రోడ్డు వేరే నిధుల నందు చేపట్టపడిన కారణంగా సదరు నిధులను విశాలాంధ్ర రోడ్డునకు తారు రోడ్డు వేయుటకు అధికారుల ఆదేశముల మేరకు ప్రతిపాదించడమైనది.

ఈ పై 3 పనులకు టెండర్లను 3 సార్లు పిలవడమైనది, కానీ టెండర్లలో ఎవరూ పాల్గొనని కారణంగా, ఎక్కువ మంది బిడ్డర్ల భాగస్వామ్యాన్ని సులభతరం చేయడానికి, మంజూరు చేసిన మూడు ప్యాకేజీలను రహదారి వారీగా అంచనా వేయాలని ఉన్నత అధికారులు ఆదేశించారు.

కావున, పై 3 పనులకు బదులుగా ఈ క్రింది పనులు చేపట్టుటకు అనుమతి కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

| **Sl.No.** | **Name of work** | **Estimate Rs. in Lakhs.** |
|---|---|---|
| 1. | Renewal of BT road with Hot mix process to Gopala Reddy road from Eluru road to Red Circle in Governorpet and Suryaraopet area 23rd Division. | **212.05** |
| 2. | Renewal of BT road with Hot mix process to Rajagopalachari street in Governor pet in 23rd division | **71.12** |
| 3. | Providing CC Road and Side drains to Dunna vari street, Mudda Subbaiah street (Back side of Swarna complex street)and Peddibotla vari street in 23rd Division. | **41.17** |
| 4. | Renewal of BT road with Hot mix process to Kaleswara rao Road from Pushpa hotel to Rajagopalachari street in Governorpet and Suryaraopet area 23rd Division. | **87.51** |
| 5. | Renewal of BT road with Hot mix process to Nakkala road in Governoepeta 23rd Division. | **86.50** |
| 6. | Renewal of BT road with Hot mix process to Alibaig street in Governoepeta 23rd Division. | **31.40** |
| 7. | Renewal of BT road with Hot mix process to Museum Road in Governorpet and Suryaraopet area 23rd Division. | **49.71** |
| 8. | Renewal of BT road with Hot mix process to Gopala Krishnaiah street in Governorpet 23rd Division. | **51.40** |
| 9. | Providing Granite and Natural stone tiles to Central Median from Daba Kotlu road to Inner Ring Road Junction in Nunna Road. | **81.14** |
| 10. | Providing BT Road to Govinda rajulu Naidu street from Dornakal road to Vemula syamala devi road in Suryarao Peta 24th division. | **40.36** |
| 11. | Providing BT Road to Boyapati vari Street from Vemula syamala devi road to Dornakal road Suryarao Peta24th division. | **24.25** |
| 12. | Providing BT Road TO Dornakal road from Eluru road to MG road in Suryarao Peta 24th division. | **39.67** |
| 13. | Providing BT Road to Vemula Syamaladevi Road from Eluru road to Red circle in Suryarao Peta 24th division. | **63.60** |
| 14. | Providing CC road to Papaiah street from Boyapativari street to Eluru road | **32.65** |
| 15. | Providing CC Road to Muthyalamma Temple Road beside of Reliance in Kasturibaipet in 24th Division | **6.86** |
| 16. | Providing BT Road with hotmix process to Visalandhra Road from Eluru Road to Izzada vari Street in 19th Division | **45.00** |
| | **Total** | **1007.00** |

కావున, G.O.Rt.No.65, MA&UD (Budget) Department, Dt.3.2.2020 నందు 100 కోట్ల గ్రాంట్ నందు అనుమతి పొందిన 40, 43 మరియు 47 ప్యాకేజి పనులకు బదులుగా పైన పేర్కొన్న 16 పనులను టెండరు సౌలభ్యము నిమిత్తము వ్యక్తిగత పనులకు పరిపాలనా ఆమోదము కొరకు, గవర్నమెంటు వారికి పంపుటకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

(Rc.No.E11-103902/2020)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:

ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి.

నకలు: అందరు అధికారులకు,
,, కమీషనరు గారి టేబుల్ నకు,
,, నోటీసు బోర్డునకు.

**పుర పరిపాలనా శాఖ**

నుండి:
శ్రీ జి.చంద్రయ్య, బి.ఏ.,
సెక్రటరీ.
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

**టు:**
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టర్,
కృష్ణా.

తేది.14-12-2020

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – కౌన్సిల్ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.14-12-2020 సోమవారం ఉదయం గం.11-30 ని.లకు జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు.
నకలు: కమీషనరు గారి టేబుల్ నకు.

ది.14-12-2020 సోమవారం ఉదయం గం.11-30 ని.లకు జరిగిన
కౌన్సిల్ వారి సమావేశపు తీర్మానములు

| | |
|---|---|
| 1/81 | ఆమోదించడమైనది. |
| 2/82 | ఆమోదించడమైనది. |
| 3/83 | ఆమోదించడమైనది. |

సం./-ఎ.ఎండి.ఇంతియాజ్,
ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టర్, కృష్ణా.

// నకలు //

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.